మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



## పథకాలకు ఆకర్షితులయ్యే చేరికలు..

**జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలకు ఆకర్షితులయ్యే బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. జడ్చర్ల మున్సి పాలిటీకి చెందిన 25మంది బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు హైదరాబాద లోని ఎమ్మెల్యే నివాసంలో పార్టీలో చేరారు. ఈమేరకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ నాయకుడు కొండల్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ పథకాలు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు సైతం ప్రశంసిస్తున్నారని తెలిపారు. అందుకే తెలంగాణ పథకాలు దేశవ్యాప్తం చేసి దేశ ప్రజలకు ఉపయోగపడాలని సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళ్లినట్లు వెల్లడించారు.



## డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీకి సిద్ధంగా ఉండాలి...

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 03, ప్రభాతవార్త:**జిల్లాలో పంపిణీకి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లకు మిషన్ భగీరథ, విద్యుత్ తో పాటు తదితర మౌళిక వసతులను కల్పించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం లబ్ధిదారుల ఎంపిక పంపిణీపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంపిణీకి సిద్ధంగా ఉన్న 781 డబుల్ బెడ్‌రూం ఇండ్లకు కావాల్సిన విద్యుద్దీకరణ, మిషన్ భగీరథ, మౌళిక వసతులను వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతంలో పూర్తైన 582, గ్రామీణ ప్రాంతంలో 199 ఇండ్లను పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో 192, అచ్చంపేటలో 150, కల్వకుర్తిలో 240 ఇండ్లు పూర్తయ్యాయని, వాటి పంపిణీకి కావాల్సిన పనులన్ని పూర్తి చేసి ఉంచాలన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతంలోని పెద్ద ముద్దునూరు 30, గన్యాకుల 25, వనపట్ల 20, ఇంద్రకల్ 20, తాడూర్‌లో 104 పూర్తి అయిన ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలన్నారు. సమావేశంలో పీఆర్ఈఈ దామోదర్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీధర్, ఆర్డీఓలు నాగలక్ష్మి, హన్మనాయక్, పాండునాయక్, రాజేష్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ జయంత్‌కుమార్‌రెడ్డి, డీఈ రమాదేవి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.





మహిళలతో కలిసి పాదయాత్ర చేస్తున్న జిఎంఆర్



పాదయాత్ర చేస్తున్న జిఆర్ఆర్, కాంగ్రెస్ నాయకులు



మాట్లాడుతున్న జిఎంఆర్

# రైతుల రుణమాఫీ చేయాలి..!

**అర్హులైన నిరుపేదలందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలి**

**ధరణి పోర్టల్ సమస్యలు తొలగించాలి**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జనవరి 03 ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీలోని సిద్దయ్యపల్లి వద్ద ఇటీవల బిఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన అరకొర డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో అవకతవకలను నిరసిస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన అందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని, రైతుల ఉసురు తీస్తున్న ధరణి పోర్టల్ రద్దు చేయాలని, స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూత్పూర్ మండలంలోని ప్రతి తండాకు రోడ్లు వేయించాలని, కరివెన ప్రాజెక్టులో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు సరైన పరిహారం, వారికి ఇస్తామన్న ఉద్యోగాలు ఇవ్వాలని, కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నిర్మించాలని, చిన్నచింతకుంట మండల కేంద్రానికి జూనియర్ కళాశాల ఏర్పాటు లాంటి తదితర హామీలన్నింటిని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. మధుసూదన్‌రెడ్డి (జిఎంఆర్) ఆధ్వర్యంలో భూత్పూర్ మండల కేంద్రంలోని చౌరస్తా నుండి (ఫలో కలెక్టరేట్) నూతన కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున పాదయాత్ర చేపట్టడం జరిగింది. పాదయాత్రలో పాల్గొన్న జిఎంఆర్‌కు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికి, జిఎంఆర్ వెంట కదం తొక్కారు. పాదయాత్ర అనంతరం డబుల్ రెడ్‌రూం ఇండ్ల దరఖాస్తుదారులతో కలిసి అడిషనల్ కలెక్టర్‌ను కలిసి ఇటీవల సిద్దయ్యపల్లి వద్ద టిఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన అరకొర డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో తీవ్ర అక్రమాలు జరిగాయని పేర్కొంటూ ఆధారాలతో కూడిన నివేదిక అందజేసి, అర్హులైన అందరికి తక్షణమే డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించాలని కోరారు. అనంతరం మీడియాతో జిఎంఆర్ మాట్లాడుతూ సిద్దయ్యపల్లి వద్ద కేటాయించిన డబుల్ బెడ్ రూం కేటాయింపులు తీవ్ర అవకతవకలు జరిగాయని తక్షణమే వాటిని రద్దుచేసి, అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే అవినీతికి అడ్డు, అదుపు లేకుండా పోయాయని ఎక్కడికక్కడ కమిషన్లకు అలవాటుపడి కమిషన్లు ఇచ్చిన వారికే ఇండ్లను కేటాయించారని ఎమ్మెల్యే తీరుపై ఫైర్ అయ్యారు. భూత్పూర్ తండాలకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే వెంకటేశ్వర్‌రెడ్డి రోడ్లు వేయించాలని, లేనిపక్షంలో తండాలకు రాకుండా ఎమ్మెల్యేను అడ్డుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా రైతులకు రుణమాఫీ, ధరణి పోర్టల్ రద్దు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని జిఎంఆర్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్టీసీని మరింత బలోపేతం చేస్తాం..

**త్వరలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభిస్తాం**

**పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జనవరి3,ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సులు సురక్షితమైనదని, ప్రమాదాలు కేవలం నామమాత్రమేనని, సంస్థ బలోపేతానికి కృషి చేస్తామని పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభించి మాట్లాడారు. నూతన అధునాతన టెక్నాలజీని ఉపయోగించుకొని ఆర్టీసీ ఉద్యోగులను లాభాల బాటలో నడిపించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తామంతా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆర్టీసీ సిబ్బంది అనేక ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. కానీ స్వరాష్ట్రంలో సంస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు తెలిపారు. వెయ్యి కొత్త బస్సులను కొనుగోలుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. కార్గో సేవలతో ఆర్టీసీ మంచి ఫలితాలు అందుతున్నాయన్నారు. హైదరాబాద్ తర్వాత అతిపెద్ద అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీగా మహబూబ్‌నగర్‌ను పటిష్ట పరిచేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి,మునిసిపల్ చైర్మన్ నర్సింహులు,డిపో మేనేజర్ సుజాతా పాల్గొన్నారు.



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## విద్యా వ్యవస్థలో కేసీఆర్ సమూలమైన మార్పులు తీసుకొచ్చారు..



టీఎల్ఎం మేళా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, జనవరి 03, ప్రభాతవార్త:దాడి తప్పిన విద్య వ్యవస్థలో సీఎం కేసీఆర్ సమూలమైన మార్పులు తీసుకొచ్చారని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బోధనభ్యాసన సామాగ్రి టీఎల్ఎం మేళా కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై సైన్స్ ప్రదర్శనను జెడ్పీటీసీ విజితారెడ్డి, డీఈఓ గోవిందరాజులు, ఎంపీపీ విజయజైపాల్‌నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఎంఈఓ శంకర్‌నాయక్‌లతో కలిసి ప్రారంభించి తిలకించారు. విద్యార్థులు తయారు చేసిన పరికరాలను ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు వివరించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ విద్య ద్వారానే వికాసం చేకూరుతుందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికై మన ఊరు-మన బడి కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తొలిమెట్టు కార్యక్రమాన్ని గత సంవత్సరం ఆగస్టు 15న ప్రారంభించిందని, తొలిమెట్టు ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా... విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు చదవడం, రాయడం, మెలుకువలను నేర్పించి విద్య అగ్రభాగాన నిలిపేందుకు ప్రవేశపెట్టారన్నారు. పాఠశాలలో ఆంగ్ల బోధనలో కూడా చక్కటి ఫలితాలు వస్తున్నాయని, భారత రాజ్యాంగంలో విద్య విధానానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. విద్యలో సమూలమార్పులు చోటు చేసుకుంటే ప్రతి ఒక్కరు ఉన్నత స్థానాలకు ఎదగడానికి ఎంతో దోహద పడుతుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతంగా చదివి ప్రభుత్వ లక్ష్యాలను నేరవేర్చాలన్నారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను సంఘం అధ్యక్షులు నాగభూషణంతో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ మోహన్‌లాల్, ఎంఈఓ సర్దార్, నోడల్ అధికారి నర్సింహ్మా, ప్రధానోపాధ్యాయులు జైపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, రాజశేఖర్, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, సర్పంచ్‌లు కుమార్, నాయకులు నిరంజన్, నర్సింహ్మా ముదిరాజ్, భీమయ్యగౌడ్, క్యాసరపు వెంకటయ్య, యాదగిరి, అలీ, కాదూరాం, ప్రసాద్, భాస్కర్‌రావు, చిన్న జంగయ్యయాదవ్,తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఏర్పాటు చేసిన సామాగ్రిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలి...

**- వీడియో కాన్ఫరెన్స్‌లో ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 03 ప్రభాతవార్త:**జనవరి 18 నుంచి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధుల సహకారంతో 100 శాతం విజయవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సూచించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి సహచర మంత్రులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రటరి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, కలెక్టర్లు, వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తన్నీరు హరీష్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరు కంటి చూపు సమస్యతో బాధపడకూడదనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ అన్ని ముందస్తు ప్రణాళికలు చేసుకొని జనవరి 18 నుంచి జూన్ 30వ తేదీ వరకు 100 పని రోజుల్లో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించేందుకు సూక్ష్మ ప్రణాళిక తయారు చేసి జిల్లా కలెక్టర్లకు పంపించామన్నారు. ఏ రోజు ఏ టీం, ఏ వార్డులో లేదా ఏ గ్రామ పంచాయతీలో ఎక్కడ కంటి పరీక్షలు నిర్వహిస్తారో, ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ముందుగా రూపొందించుకున్న ప్రణాళిక ప్రకారం మాత్రమే కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. గత కంటి వెలుగు కార్యక్రమంలో 1.54 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 50 లక్షల మందికి కంటి అద్దాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సారి సైతం దాదాపు అంతే స్థాయిలో కంటి పరీక్షలు నిర్వహించి మందులు, కంటి అద్దాలు ఉచితంగా ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్దం చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే 30 లక్షల దగ్గర చూపు అద్దాలు జిల్లాలకు పంపించామన్నారు. 2023 జనవరి 18 నుంచి ప్రారంభం కానున్న కార్యక్రమం వారంలో 5 రోజులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 9గంటలకు ప్రారంభమై సాయంత్రం 4గంటల వరకు పరీక్షలు నిర్వహించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 97,483 జనాభా ప్రతిపాదికన 100 రోజుల్లో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించేందుకు 50 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. 547 గ్రామ పంచాయతీ, మున్సిపాలిటిల్లోని వార్డుల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు దప్పు సాటింపు వేయించాలన్నారు. జిల్లాకు కావాల్సిన 73,596 దగ్గర చూపుకు కావాల్సిన రీడింగ్ గ్లాసెస్‌లు రానున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ నెల 12వ తేదీన జిల్లా మంత్రివర్యులు, శాసనసభ్యులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించి, ప్రతి ఒక్కరికి కంటి చూపును మెరుగు పరిచేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో స్పెషల్ చీఫ్ సెక్రటరి అరవింద్‌కుమార్, కమీషనర్ శ్వేతా మహంతి, డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా నుంచి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, అదనపు కలెక్టర్ మనుచౌదరి, జెడ్పీ చైర్మన్ శాంతకుమారి, జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్‌లాల్, కంటి వెలుగు ప్రొగ్రామ్ అధికారి రాజశేఖర్, నర్సింగ్‌రావు, రవినాయక్, జయంత్‌కుమార్, బాల్‌రాం, రాజేష్ తదితరులు ఉన్నారు.





వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి తన్నీరు హరీష్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## వనపర్తి రాక్ గార్డెన్ ఏర్పాటు..

**కొత్త పార్కులో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ విగ్రహం ఏర్పాటు..**

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,జనవరి 03 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజపేట శివారులో ప్రతిష్టాత్మకంగా నిర్మాణమవుతున్న రాక్ గార్డెన్ నిర్మిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మంత్రి నిరంజన్ రెడ్డి హైదరాబాద్‌లోని అత్తాపూర్‌లో ఆచార్య జయశంకర్ విగ్రహం పనులను పరిశీలించారు. కొత్త పార్కులో ప్రతిష్టాత్మకంగా తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తుది మెరుగుల్లో విగ్రహం ఉన్నట్లు ఆయన సూచించారు. వనపర్తి జిల్లా కేంద్రం విస్తరిస్తున్న నేపథ్యంలో పట్టణవాసులకు ఆహ్లాదకరంగా ఉండాలన్న తలంపుతో రాజాపేట శివారులో రాక్ గార్డెన్ ఏర్పాటు చేస్తున్నట్లు గార్డెన్ లో ఆచార్య జయశంకర్ విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే రాజనగరం అమ్మ చెరువు, తాళ్ల చెరువు, నల్లచెరువు, ఈదుల చెరువు, లక్ష్మీకుంట పెద్దఎత్తున విస్తరించాయని అన్నారు. పార్కుల సుందరీకరణ, చెరువుల విస్తరణ, ఎకో పార్క్ ఏర్పాటుతో ప్రకృతి ప్రేమికులు సేద తీరుతున్నారని అన్నారు. రాక్ గార్డెన్ ఏర్పాటు తో మరో పార్కు అందుబాటులోకి రానున్నట్లు ఆయన తెలిపారు.



విగ్రహ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

## నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో....

# వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

- **మద్యం మత్తులో ఇద్దరు మృతి... - కాల్వలో పడి మరోకరు మృతి...**
- **కల్తీ మద్యం సేవించడం వల్లనే మృతి చెందారని కుటుంబ సభ్యుల ఆరోపణ**
- **హడావుడిగా మద్యం దుకాణాలను తనిఖీ...**
- **కల్తీమద్యం కాదన్న ఎక్సైజ్ సూపరింటెండెంట్..**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 03 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మద్యం మత్తుకు గురై ఇద్దరు మృతి చెందగా, మరోకరు మద్యం మత్తులో ద్విచక్ర వాహనంపై వెళ్తూ కాల్వలో పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. సంఘటనలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... జిల్లా కేంద్రంలోని మోతి మద్యం దుకాణం ముందు నల్లవెల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ నరసింహ (52) మృతి చెందగా,సోమవారం రాత్రి అదే మద్యం దుకాణంలో మద్యం కొనుగోలు చేసి మద్యం సేవించి మత్తులో ఉన్న నరసింహ ఉదయం మృతిచెందినట్లు గుర్తించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. మండల పరిధిలోని కుమ్మెర గ్రామానికి చెందిన మంగళవారం మధ్యాహ్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా కూర్చొన్న దగ్గరే ఊషన్న(51) మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు. అతని జేబులో మద్యం బాటిల్ గుర్తించగా అది మోతి వైన్స్‌లో కొనుగోలు చేసినట్లు గుర్తించినట్లు సమాచారం. అదే విధంగా తాడూర్ మండలం చెర్ల ఇటిక్యాల గ్రామానికి చెందిన బాబు గౌడ్ (48) నాగర్‌కర్నూల్‌లో మద్యం సేవించి బైక్‌పై గ్రామానికి వెళ్తుండగా కుమ్మెర గ్రామం వద్ద గల కాల్వలో పడి సోమవారం రాత్రి మృతి చెందాడు. వీరందరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించి ఆయా కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒకే రోజు మద్యం సేవించి ముగ్గురు మృతి చెందడం జిల్లాలో కలకలం రేపింది. ఈ సంఘటలన్ని కూడా నాగర్‌కర్నూల్ జిల్లా, మండలానికి చెందిన గ్రామాల్లో కావడం చర్చనీయాంశంగా మారింది. మృతులు ఊషన్న, నర్సింహ్మాల కుటుంబ సభ్యులు కల్తీ మద్యం వల్లనే మృతి చెందారని ఆరోపించారు. ఇట్టి కుటుంబాలకు ప్రభుత్వపరంగా రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని కేవీపీఎస్ నాయకులు, పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మోతి వైన్స్ షాపులో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు హడావుడిగా తనిఖీలు చేపట్టి మద్యం నమూనాలను సేకరించారు.

**కల్తీ మద్యం సేవించడం వల్లే మృతి చెందారు... మృతుల కుటుంబ సభ్యుల ఆరోపణ...**

జిల్లా కేంద్రంలోని మోతి వైన్స్‌లో కల్తీ మద్యం సేవించి తమ కుటుంబ సభ్యులు మృతి చెందారని ఆరోపించారు. తమ కుటుంబాలకు జరిగిన నష్టానికి ప్రభుత్వం బాధ్యత వహించి మద్యం దుకాణదారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**కల్తీ మద్యం వల్ల మృతి చెందలేదు : ఎక్సైజ్ ఈఎస్**

ఫయాజ్ జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి, మంగళవారం మధ్యాహ్నం మద్యం సేవించి మృతి చెందిన నరసింహ, ఊషన్నలు కల్తీ మద్యం సేవించచడంవల్ల మృతిచెందలేదని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఫయాజ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని మోతి వైన్స్ షాపులో నమూనాలను సేకరించామని, నమూనాలను ల్యాబ్‌కు పంపించామని, అందులో కల్తీ మద్యం విక్రయించినట్లుగా తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడ కల్తీ మద్యం లేదని, ఒక వేళ నిబంధనలకు విరుద్ధంగా కల్తీ మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.



మృతి చెందిన నరసింహ



మృతి చెందిన ఊషన్న



తనిఖీలు చేపడుతున్న ఎక్సైజ్ పోలీస్ శాఖ



ఊషన్న జేబులో ఉన్న మద్యం సీసా కొనుగోలు చేసిన వివరాలు చిత్రం

## దేహదారుడ్యానికి క్రీడలు దోహదం:ఎస్ఐ, తహశీల్దార్

**జీన్గరాలలో క్రికెట్‌టోర్నమెంట్ ప్రారంభం**



**దేవరకద్ర,జనవరి 03 ప్రభాతవార్త:** దేహధారుడ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని దేవరకద్ర ఎస్ఐ భగవంతరెడ్డి,తహశీల్దార్ జ్యోతి అన్నారు. దేవరకద్ర మండలం జీన్గరాలలో మంగళవారం క్రికెట్‌టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర ఎస్ఐ భగవంతరెడ్డి, తహశీల్దార్ జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. క్రీడలకు ప్రతి ఒక్కరు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. శాంతియుత వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించుకోవాలన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ, తహశీల్దార్ బౌలింగ్, బ్యాటింగ్ చేసి క్రికెట్‌టోర్నమెంట్ ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన ఎస్ఐ, తహశీ ల్దార్‌లకు గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, యంపీటీసీ తిరుపతయ్య,క్రికెట్‌టోర్నమెంట్ ఆర్గనైజర్స్ ,యువకులు,క్రీడాకారులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మన్యంకొండలో కొనసాగుతున్న ధనుర్మాసపూజలు..

**ప్రతిరోజు బ్రహ్మముహూర్తంలో ద్రావిడ భాషలో పురోహితుల పాశురపఠనం**



**దేవరకద్ర,జనవరి 03 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పవిత్రమాసం ధనుర్మాసపూజలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రతి ఏడాది దేవస్థానంలో ధనుర్మాసంలో నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ సాంప్రదాయరీతిలో గత నెల 17న దేవస్థానంలో ధనుర్మాసపూజలు ప్రారంభమయ్యాయి. సంక్రాంతి పండుగ వరకు గోదాదేవి కళ్యాణంతో ఈ పూజలు దేవస్థానంలో కొనసాగుతాయి. ధనుర్మాసం సందర్భంగా దేవస్థానంలో ప్రతి రోజు తెల్లవారుజామున పురోహితులు గోదాదేవి ఆలపించిన పాశురాలను(తిరుప్పావై శ్లోకాలను) పఠిస్తున్నారు. ఈ విధంగా నెల రోజుల పాటు ప్రతి రోజు ఒక పాశురం చొప్పున స్వామి వారి గర్భగుడిలో బ్రహ్మముహూర్తంలో పురోహితులు పఠిస్తున్నారు. ద్రావిడ భాషలో ఈ పాశురాలను పఠిస్తారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు,ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్‌గౌడ్,శ్రీకాంత్,నారాయణరెడ్డిలతో పాటు పురోహితులు తదితరులు పాల్గొంటున్నారు.

## గిరిజన ఉద్యోగుల సంఘం
## జిల్లా అధ్యక్షులు కబీర్‌దాస్‌కు ఘన సన్మానం..



**జిల్లాఘణపురం,జనవరి 03 ప్రభాతవార్త:** మండల పరిషత్ కార్యాలయ సముదాయం ఆవరణలో మంగళవారం జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘంఅధ్యక్షులుగా ఎంపికైన పంచాయితీరాజ్ ఏఈ నేనావత్ కబీర్దాస్ గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.అర్జున్ నాయక్ టీచర్‌ను ఎంపీపీ కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో గిరిజన ప్రజా ప్రతినిధులు పూలమాల శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గిరిజనుల ఉద్యోగుల సమస్యల కోపం నూతనంగా ఎంపికైనా గిరిజన ఉద్యోగుల జిల్లా సంఘం నేతలు కృషి చేయాలని అన్నారు. గిరిజ నులు అన్ని రంగాల్లో అభివృద్ది చెందవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. గిరిజన ఉద్యోగుల అం దదంగా గిరిజన ప్రజాప్రతినిధులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. గిరిజన ఉద్యోగులు ఆర్థికంగా అభివృద్ధి చెంది గిరిజన యువతకు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్ర మంలో సర్పంచులు పీనా నాయక్, శ్రీను నాయక్, భాష నాయక్, రమేష్ నాయక్,త ఉల్జా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆయిల్ ఫామ్ పంటలను వేసుకోవాలి..

**రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు చుక్క ఆశిరెడ్డి**



**అమరచింత,జనవరి 03 ప్రభాతవార్త:** రైతులు వరిసాగుకు బదులుగా నీటి వసతి ఉన్న వ్యవసాయ పొలంలో ఆయిల్ ఫామ్ పంటలను వేసుకోవాలని అమరచింత మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చుక్క ఆశిరెడ్డి రైతులను కోరారు. మంగళవారం మండల పరిధిలోని క్రిష్టంపల్లి, ప్రియదర్శిని, నందిమల్ల గ్రామ రైతు వేదికలో వ్యవసాయ అధికారులు ఆయిల్ ఫామ్ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు చేసే ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% సబ్సిడీ అందిస్తుందని అలాగే బీసీ రైతులకు 90% సబ్సిడీ ఇస్తుందని డ్రిఫ్, మొక్కలు, ఆయిల్ ఫామ్ సాగుకు ఏడాదికి రూ.4వేలు ఇస్తుందని ఆయన తెలిపారు. రైతులు ఆయిల్ ఫామ్ పంటలపై దృష్టి సారించాలని ఆయన రైతులను కోరారు. కార్యక్రమంలో ఏఈఈఓ మల్లేష్, ఆయా గ్రామాల సర్పంచులు చెన్నమ్మ, రామలింగేశ్వరమ్మ, సర్వారెడ్డి, లక్ష్మారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఈనెల 12వ తేదీ నుండి రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్..



**వనపర్తి టౌన్,జనవరి 03 ప్రభాతవార్త:** వివేకానంద జయంతి సందర్భంగా యువజన ఉత్సవాలలో భాగంగా సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తల్లి సింగిరెడ్డి తారకమ్మ స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి టోర్నమెంట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల జట్లు పాల్గొంటాయి మొదటి విజేత బహుమతి రూ.1లక్ష50వేలు 2వ విజేత బహుమతి రూ.75వేలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రెండు బహుమతులు కలిపి రూ.30వేలు క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో భాగంగా మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ శ్రీకృష్ణదేవరాయ పాలిటెక్నిక్ కాలేజీలో మైదానాన్ని పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో కౌన్సిలర్ పుట్టపాకుల మహేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సూర్యవంశం గిరి, జీవి ప్రశాంత్, కోచ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులుగా కొరిగెల గోపాల్..



**జిల్లాఘణపురం,జనవరి 03 ప్రభాతవార్త:** జిల్లాఘణపురం మండల నూతన బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులుగా కొరిగెల గోపాల్ ముదిరాజ్, ఆర్. హనుమంతులను ఎంపిక చేసినట్లు వనపర్తి బీఎస్పీ అసెంబ్లీ ఇన్చార్జీ మొల్గర తిరుమలేష్ తెలిపారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో గత నెల 25రోజున పార్టీలో చేరారని గుర్తు చేశారు. దేశంలో నూటికి 90% ఉన్న బహుజనులకు రాజ్యాధికారం దక్కాలంటే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు కలిసి రావాలని కొరిగెల గోపి కోరారు. దేశంలో రాజకీయంగా, ఆర్థికంగా, అభివృద్ధి చెందాలంటే బీఎస్పీ తోనే సాధ్యం అని అన్నారు. దేశంలొ బహుజనులకు రాజ్యాధికారం రావాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.

## మహిళా లోకానికి
## స్ఫూర్తి ప్రదాత...సావిత్రి బాయిపూలే

**సెక్టోరియల్ అధికారిని సూర్యచైతన్య**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 03, ప్రభాతవార్త:**స్త్రీ విద్య విప్లవ కారిణి, నేటి మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత, మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే అని సెక్టోరియల్ అధికారిని సూర్య చైతన్య అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మంగళవారం నాగర్‌కర్నూల్ డీఈఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేల సంవత్సరాల స్త్రీల బానిసత్వానికి విముక్తి మార్గదర్శిణి విద్యా, విజ్ఞానం స్వేచ్ఛ స్వాతంత్ర్యలను స్త్రీ జాతికి ప్రసాదించి అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం అలుపెరుగని పోరాటం చేశారని ఆమె అన్నారు. సంఘసంస్కర్త భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే అన్నారు. కార్యక్రమంలో గణాంక అధికారి ఈశ్వరప్ప, కృష్ణారెడ్డి, సుజాత, నాగేందర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసాచారి, రవియాదవ్, సైదాబాను, శారద, స్వర్ణలత తదితరులు ఉన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి 192వ జయంతి వేడుకలు..



సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహిస్తున్న ప్రజా ప్రతినిధులు



సావిత్రి బాయి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం



పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న కెవిపీఎస్ నాయకులు

**శ్రీరంగాపురం,జనవరి 03 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర మంగళవారం మండల అంబేద్కర్ యువజన సంఘం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయి పూలే 192వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కె.నారాయణ చేతుల మీదుగా కేక్ కటింగ: చేయడం జరిగింది. పలువురు నాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చేసినటువంటి సేవలు సమాజానికి ఎంతో మేలు అని వారు చదువును అభ్యసించకపోతే ఈ రోజుల్లో స్త్రీలు వంటింటికే పరిమితమయ్యేటువంటి వాళ్లు అని అన్నారు. ఆమె స్థాపించిన విద్యా సంస్థలు ఎన్నో విధాలుగా అణగారిన వర్గాల అభివృద్ధికి తోడ్పడుతున్నాయని మహాత్మ జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయి పూలే కి చదువు నేర్పించకపోతే నేడు సమాజంలో ఉన్న ఆడవారు విద్య నుండి హిమాలయ శిఖరాల వరకు ఎదుగుతున్నారు అంటే దానికి కారణం సావిత్రి బాయి చలవే అని అన్నారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు, అంగన్వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకు అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి డీసీసీ అధ్యక్షులు, శ్రీరంగాపురం జడ్పీటీసీ రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఆయన మాట్లాడుతూ నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసి మహిళా విద్యాభివృద్దికి ఎనలేని కృషి చేసిన తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు అని గొప్ప సంఘ సంస్కర్త, రచయిత్రి, స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి అని ఆమె ప్రతి ఒక్కరికి ఆదర్శం అని, ప్రతి ఒక్క ఆడబిడ్డ ఆదర్శంగా తీసుకొని సమాజంలో అక్షర సుమాంజలు వెదజల్లాలని ఆ తల్లి ఆశీస్సులతో ప్రతి ఆడబిడ్డ ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, కంబలాపూర్ ఎంపీటీసీ ఎల్లస్వామి, మండల నాయకులు ఆశన్న, హఫీజ్, గంగాధర్, చందు, పురుషోత్తం యాదవ్, మద్దిలేటి, శ్రీనివాసులు, గంగన్న, సొప్పరి రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లాఘణపురంలో...**

దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త మహిళా విద్యకు జీవితం అంకితం చేసిన త్యాగ మయి సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా మంగళవారం బస్టాండ్ ఆవరణలో సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సామాజిక కార్యకర్త కమ్మరి గోపి మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే ఆధునిక విద్య ద్వారానే బాలికల విముక్తి సాధ్యపడుతుందని అన్నారని గుర్తు చేశారు. నమ్మిన సిద్ధాంతాలను సాకారం చేయడానికి తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిందని అన్నారు. భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆడపిల్లల చదువుకోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి అని సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి అని అన్నారు. సావిత్రి బాయి సేవలు ఎప్పటికీ మరువలేనివని దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దాసర్ల భూమయ్య, పల్నాటి శ్రీనివాసులు, బండారి నరసింహ, వెంకటేశ్వర్లు, సత్యంగౌడ్, డ్రైవర్లు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

**అమరచింతలో...**

కేవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి 192వ జయంతి అమరచింత మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.ఇ శ్యాంసుందర్, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.అజయ్ మాట్లాడుతూ 1831 జనవరి 3వ తేదీన మహారాష్ట్రలోని నైగాన్ సతారా లో సావిత్రి బాయి జన్మించారు. 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలలను ప్రారంభించారు. మే 12న బహుజనులకు మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటు చేశారని వారి జీవితాకాలంలో మొత్తం 52 పాఠశాలలను స్థాపించారని గుర్తు చేశారు. 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక సమాజ సంస్థను ఏర్పాటు చేశారు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎ.బుచ్చన్న, ఎస్.లక్ష్మణ్, ఎస్.ప్రభాకర్, సైమన్,చిట్టెమ్మ, ఆశ,బి.సులోచన, మన్నెమ్మ, మర్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణాలను త్వరితగతిన పూర్తి చేయాలి:జడ్పి సీఈఓ



మన ఊరు మన బడి
పనులను పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి

**జిల్లాఘణపురం,జనవరి 03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని షాపూర్ మండల కేంద్రంలోని పాఠశాలల్లో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల ప్రత్యేక అధికారి జడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి పాఠశాలలో మిగిలిపోయిన పనులను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పనులు వేగవంతంగా గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో సుందరీకరణలో భాగంగా మొక్కలు విరివిగా నాటాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా మన ఊరు మన బడి కార్యక్రమాన్ని ప్రారంభించింది అని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థికి ప్రశాంతమైన వాతావరణంలో నాణ్యవంతమైన విద్యను అందించడమే ధ్యేయంగా ఉపాధ్యాయులు కృసి చేయాలని అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలలో మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గ్రామాల్లో యువతకు ఉపయోగపడే విధంగా వాకింగ్ ట్రాక్లు వివిధ ఆటలకు సంబందించిన కోర్టులను ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామాల్లోని ప్రతి పౌరుడు శారీరకంగా బలంగా ఉండేలా క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నర్సరీలను సందర్శించి మొలకెత్తని బ్యాగులను మళ్లీ విత్తనాలు నాటాలని వన సేవకులకు తెలిపారు. గ్రామస్తుల కోరక మేరకు హరితహారంలో భాగంగా మొక్కలను పంపిణీ చేయాలని అన్నారు. గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తక్షణమే తొలగించాలని సూచించారు. షాపూర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి పంచాయితీ కార్యదర్శి కి సూచనలు చేశారు. పంచాయితీ రికార్డుల నమోదులో అశ్రద్ద వహించరాదని పంచాయితీ కార్యదర్శి ని ఆదేశించారు. టెక్నికల్ అసిస్టెంట్లతో ఉపాధి యాక్షన్ ప్లాన్ 2023-24 సంవత్సరంలో చేపట్టబోయే పనులు అధిక సంఖ్యలో గుర్తించాలని అన్నారు. ఉపాధి పనులపై ప్రజా ప్రతినిధులు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ్ కుమార్, ఎంపీఓ రాజు, ఎంఈఓ ఉషారాణి, సర్పంచ్ బాలాంజనేయులు గౌడ్, ఎంపీటీసీ విజయలక్ష్మీ, ఏపీఓ సత్యనారాయణ, ఏఈ సాయిరెడ్డి, సామాజిక కార్యకర్త కమ్మరి గోపి, పంచాయితీ కార్యదర్శులు రవితేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలో అంగరంగ వైభవంగ అయ్యప్ప స్వామి మహాపడి పూజ..



మహాపడి పూజ నిర్వహిస్తున్న గురుస్వాములు

**అమరచింత,జనవరి 03 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని శ్రీహరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ అయ్యప్ప స్వామి భక్తులు ఘనంగాఇ నిర్వహించారు. అయ్యప్ప స్వామి పడి పూజ సందర్భంగా పట్టణంలో కలశం ఊరేగింపు అయ్యప్ప స్వాములు భక్తి గీతాల ఆలపిస్తూ కోలాటం ఆడుతూ భక్తి శ్రద్దలతో శోభయాత్ర రాజీవ్ చౌరస్తా, శ్రీకృష్ణ నగర్, తిరుమల వీధి, గణేష్ నగర్ వీధులలో శోభయాత్ర నిర్వహించారు. అనంతరం శ్రీహరిహర అయ్యప్ప స్వామి దేవాలయంలో గురుస్వాములు గోపాలకృష్ణ,మాకం నరసింహులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి కి తేనే, పెరుగు, పంచామృతం వివిధ రకాల పూవులతో అలంకరించి 18మెట్ల పూజను భక్త జనావళి మధ్య పూజా కార్యక్రమం నిర్వహించారు. అలాగే శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, పీసీసీ మాజీ అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్, కె.ప్రశాంత్ రెడ్డి, కొత్తకోట సిదార్థ్ రెడ్డి, కొండయ్య, శ్రీహరిహర అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు మోదిమనోహర్ రాజు, మేర్వరాజు, హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గ్రామాలను విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు..

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు
కేశం నాగరాజు గౌడ్

**అమరచింత,జనవరి 03 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని పీసీసీ మాజీ అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ అన్నారు. మంగళవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆయూబ్‌ఖాన్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హయాంల ఉమ్మడి రాష్ట్రంలో గ్రామ పంచాయితీలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, తెలంగాణ రాష్ట్రంలె గ్రామాలలో సర్పంచులు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తే బిల్లులు రాక సర్పంచులు ఆత్మహత్యలు పాల్పడే అవకాశం ఉందని ఆయన అన్నారు. గ్రామ పంచాయితీలకు కేంద్రం నిధులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం కాజేయడం అన్యాయమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జనవరి 26వ తేదీ నుండి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాదయాత్ర ప్రారంభమవుతుందని పాదయాత్రను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఈకార్యక్రమంలో తులసి రాజ్, ఎస్.ఎమ్ అరుణ్ కుమార్, శ్యామ్, శ్రీనివాసులు, తౌఇక్, విష్ణు, హనుమంతు, గణేష్, పాల్గొన్నారు.

## రెవెన్యూ ఎంప్లాయిస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 03, ప్రభాతవార్త:**తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ రూపొందించిన రెవెన్యూ డైరీ, క్యాలెండర్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆవిష్కరించారు. ట్రెసా జిల్లా ప్రతినిధులు మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి క్యాలెండర్, డైరీని ఆవిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా డైరీలో రెవెన్యూ చట్టాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, రెవెన్యూ శాఖకు సంబంధించిన విలువైన సమాచారం పొందుపరిచారని కలెక్టర్ అభినందించారు. ప్రజలకు మరింత చేరువై ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ధరణిలో నెలకొన్న భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రెవెన్యూ ఉద్యోగులను కోరారు. జిల్లాలో ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత చేరవ కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు యం.శ్రీనివాసులు, కార్యదర్శి వెంకటరమణ, అసోసియేషన్ ప్రెసిడెంట్ ఖాజామైనుద్దిన్, రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు రాంమోహన్, రఘు, రవికుమార్ తదితరులు ఉన్నారు.

## కల్తీ మద్యం తాగి చనిపోయిన
## నరసింహ కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 03, ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన నరసింహ జిల్లా కేంద్రంలోని మోతి వైన్స్‌లో కల్తీ మద్యం తాగి మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో కొంతమంది సిండికేట్‌గా ఏర్పడి కల్తీ మద్యం తయారు చేసిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అధికారులు తనిఖీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మామూళ్ల మత్తులో అధికారులు ఉన్నారని, జిల్లా కలెక్టర్ స్పందించి కల్తీమద్యం విక్రయిస్తున్న వైన్స్ షాపులను సీల్ చేయాలన్నారు. కల్తీ మద్యం తాగి మృతి చెందిన నరసింహ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**రూ.2269 ధర పలికిన కింటాల్ సోన ధాన్యం**

**దేవరకద్ర,జనవరి 03 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు మంగళవారం 15 కింటాళ్ళ సోనాధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2269 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.2112 ధర పలికింది.అలాగే 47 కింటాళ్ళ కందులను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ కందులకు అత్యధికంగా రూ.6950 ధర పలికింది. అతితక్కువగా రూ.6930 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## ఆయకట్టుకు కొనసాగుతున్న
## కోయిల్‌సాగర్ నీటిసరఫరా



**దేవరకద్ర,జనవరి03 ప్రభాతవార్త:**జిల్లాలోని భారీనీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్ నుండి మంగళవారం ఆయకట్టుకు కుడి,ఎడమ కాలువల ద్వార నీటిసరఫరా కొనసాగింది. దీంతో ప్రాజెక్టులో నీటిమట్టం 30 ఫీట్లకు తగ్గింది.గత నెల 25న ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు దేవరకద్ర,నారాయణపేట ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వం రెడ్డి,రాజేందర్‌రెడ్డిలు నీటిసరఫరాను ప్రారంభించిన విషయం విధితమే. ఈ నీటిసరఫరా దాదాపు 10 రోజుల పాటు ఏకధాటిగా కొనసాగుతుంది. అయితే ఆయకట్టుకు నీటిసరఫరా చేస్తుండటంతో ప్రాజెక్టు పరిదిలోని దేవరకద్ర,మరికల్,ధన్వాడ మండలాలకు చెందిన ఆయకట్టు రైతులు వ్యవసాయపనులు ప్రారంభించారు.

## ఘనంగా సావిత్రిభాయిపూలే జయంతి వేడుకలు





**బిజినేపల్లి, జనవరి 03 ప్రభాతవార్త :** మండలంలోని గుడ్లనర్వ, గంగారం, పాలెం, బిజినేపల్లి తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం సావిత్రిభాయి పూలె 192వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా గుడ్లనర్వ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖ నం పోటీల్లో గెలుపొందిన వారికి ఉపాధ్యాయులు పచ్చిపాల సుబ్బ య్య సహకారంతో బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో క్లాస్ మెట్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కందూరి లక్ష్మణస్వామి, కోశాధికారి వీరా చారి, ఉపాధ్యక్షులు గంధం వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, క్లాస్‌మెంట్ క్లబ్ ప్రతినిధి శ్రీను, డివిజన్ ప్రధాన కార్యదర్శి రమణకుమార్, గుడ్లనర్వ ప్రధానోపాధ్యాయులు భాస్క ర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జహంగీర్, వెంకటస్వామి, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, గంగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్,ఉపాధ్యాయులు రాజారాం, ప్రకాష్, రత్నశేఖర్, రాజప్ప, యాకూబ్ అలీ, కురుమయ్య, రమాదేవి, హిందూమతి, ఊర్మిళ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీకి నూతన సంవత్సర
## శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు



**వెల్దండ, జనవరి 03, ప్రభాతవార్త:**ఎమ్మెల్సీ కసిరెడ్డి నారయణరెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో వెల్దండ మండలం లోని పలు గ్రామాలకు చెందిన నాయకులు సిద్దమోని రమేష్‌గౌడ్, కాలే వెంకటేష్, దేశమోని తిరుపతిగౌడ్, రవిగౌడ్, శ్రీకాంత్, తిర్మల్‌రావు, శ్రీనివాస్‌యాదవ్, రాజునాయక్, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకత్వంలో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు.

## నేడు మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే

**కోయిల్‌కొండ, జనవరి 03 ప్రభాతవార్త :** నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి నేడు పర్యటించనున్నారని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణ, ఎంపిపి శశికళ భీంరెడ్డిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ వెంకట్రావు పర్యటించి మండలంలోని వివిధ అభివృద్ధ పనులకు శంకుస్థాపన చేయనున్నారని వారు తెలిపారు. ముందుగా మండల కేంద్రంలోని నాలుగు వరుసల రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్ వెలుగులకు శంకుస్థాపన చేసి, మండల తహసిల్దార్ కార్యాలయం మరమ్మతుల కోసం శంకుస్థాపన చేసిన అనంతరం మండల కేంద్రంలోని శ్రీరామకొండ దివ్యక్షేత్రం దిగువ భాగాన గల రైతు వేదిక దగ్గర కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం శేరి వెంకటాపూర్ గ్రామంలో నిర్వహించే సమావేశంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి పాల్గొని ప్రసంగిస్తారని వారు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని పార్టీ శ్రేణులు, అధికార యంత్రాంగం తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు...

**పెద్దమందడి, జనవరి 03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ మనిగిళ్ల ఉన్నత పాఠశాలలో మంగళవారం సావిత్రిబాయి పూలే 192వ జయంతి ని ఘనంగా జరుపుకున్నారు. జీవిత విశేషాలను వక్తలుగా వివరించారు. బాలికల విద్య యొక్క ఆవశ్యకతను మహిళా ఉపాధ్యాయులు వివరించారు. బాలికలు, మహిళల అభ్యున్నతికి పాటుపడిన సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, ప్రతి విద్యార్థిని ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులు నాగేశ్వరమ్మ, చంద్రకళ, సురేఖ, కుమారి దివ్యలను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువా, పూలతో సత్కరించి సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో మణిగిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శంకర్ గౌడ్, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, విజయ్ కుమార్, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన యువత ఫౌండేషన్ సభ్యులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి 03 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని సింహగిరి ఏరియాకు చెందిన సాహితి (11) అమ్మాయి అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరగా అక్కడి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించగా అమ్మాయికి రక్తం చాలా తక్కువగా ఉందని తెలిపారు. చాలా అరుదుగా దొరికే ఎ నెగిటివ్ రక్తం ఎక్కించాలని వైద్యులు నిర్ధారించారు. వారి కుటుంబ సభ్యులు మహబూబ్‌నగర్‌లో ఎ బ్లడ్ బ్యాంకులలో అడిగిన బ్లడ్ గ్రూప్ లభించలేదు. సహాయ ఫౌండేషన్ గురించి తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు వెంటనే సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్‌ను సంప్రదించగా వెంటనే స్పందించి రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన బాబురావు అనే రక్తదాత సమాచారం ఇవ్వడంతో అర్ధరాత్రి 12 గం.ల సమయంలో కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అరుదుగా దొరికే ఎ నెగిటివ్ రక్తదానం చేసి అమ్మాయి ప్రాణాలు కాపాడారు. దీంతో కలిపి బాబురావు అనే రక్తదాత 26వ సారి రక్తదానం చేశానని తెలిపారు.



రక్తదానం చేస్తున్న బాబురావు

## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్క చెల్లెలు రక్తదానం..

**వనపర్తి టౌన్, జనవరి 03 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రం ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో టీచర్స్ కాలనీకి చెందిన అక్క చెల్లెలె తండ్రి సోనాలు వర్ధంతి సందర్భంగా 3 అక్కాచెల్లెలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. గతంలో తన తండ్రి గాంధీ హాస్పిటల్ లో బ్లడ్ దొరకక చనిపోయాడని, సమయానికి రక్తం దొరకక ఎంత ఇబ్బంది పడ్డామో మాకు తెలుసు అని మంగళవారం తండ్రి వర్ధంతి సందర్భంగా రక్తదానం చేసిందనందుకు మాకు చాలా సంతోషంగా ఉందని ఆ ముగ్గురు అక్కాచెల్లెలు తెలిపారు. గతంలో తన తండ్రి కూడా కర్తదానం చేయడంలో చాలా ఉత్సాహం చూపేవాడని తెలిపారు. రక్తదానం చేసి మరొకరి ప్రాణాల్ని కాపాడటంలో మేము మా వంతు కృషి ఎప్పటికి ఉంటుందని తెలిపారు. ఇంకా చాలా మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకురావాలని యువశక్తి ఫౌండేషన్ సూచించింది. కార్యక్రమంలో ఉమారాణి, కళ్యాణి, శోభారాణి, యువశక్తి ఫౌండేషన్ స్టేట్ ప్రెసిడెంట్ నరేష్ యాదవ్, ముక్తర్, రెడ్‌క్రాస్ చైర్మెన్ వహీద్ ఉన్నారు.



## ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు..

**వనపర్తి టౌన్, జనవరి 03 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. సమాజంలో అసమానతె తొలగిపోయి సమానతలు పెంచుకోవాలంటే చదువే ముఖ్యమని ఆనాడు జ్యోతిబాపూలే ఆశయ సాధనకై సావిత్రి బాయి పూలే చదువుకొని ఎంతో మందికి విద్యాబుద్దులు నేర్పి సమ సమాజ కోసం పాటుపడిందని ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. వారిని ఆదర్శంగా తీసుకోని ఎంతో మంది మహిళలు ఈ నాడు చంద్రగ్రహణం పైకి ఐపీఎస్, అధికారులుగా, డాక్టర్లుగా, విద్యావంతులుగా వెలుగొందుతున్నారని అన్నారు. ఆడపిల్లల కుటుంబాల్లో వారి ప్రాధాన్యత ఎంతో గొప్పదని పిల్లల పెంపకంలో తల్లులు ఎన్నో కష్టానష్టాలకు ఓర్చుకోని కుటుంబాన్ని తీర్చిదిద్దుతున్నారని సావిత్రిబాయి జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేయడం ఆనందదాయకమని అన్నారు. కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, దాసరాజు భాస్కర్, మహిళా నాయకులు లీలావతి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, గంగాధర్, దిలీప్, నరసింహ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు సన్మానం చేయడం జరిగింది.



## ఆకట్టుకున్న బోధన అభ్యసన సామగ్రి ప్రదర్శన

**లింగాల, జనవరి 03 ప్రభాతవార్త :** తొలిమెట్టు కార్యక్రమం అమలులో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులచే తయారు చేయబడిన బోధన అభ్యసన సామాగ్రిని ప్రదర్శన కార్యక్రమానికి సింగిల్‌విండో ఛైర్మన్ హనుమంత్‌రెడ్డి, మండల విద్యాధికారి చంద్రుడుతో కలిసి ప్రారంభించారు. ఈ బోధన అభ్యసన కార్యక్రమానికి మండలంలోని 25 పాఠ శాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొ న్నారు. ఉపాధ్యాయులచే తయారు చేయబడిన బోధన ఉపకరణాలను ప్రదర్శించగా అన్ని పాఠశా ల విద్యార్థులు సందర్శించారు. ఉపకరణాల నుండి ఉత్తమమైన వాటిని సబ్జెక్టుకు ఒకటి చొప్పున నాలుగింటిని ఎంపిక చేసి జిల్లాస్థాయిలో టిఎల్ఎం మేళాకు పంపడం జరుగుతుందని తొలిమెట్టు మండల నోడల్ అధికారి శేఖర్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కెటి తిరుపతయ్య, ప్రధానోపాధ్యాయులు రామస్వామి, అంజిలాల్, తాహెర్‌పా షా, ప్రభాకర్‌రావు, గోపాల్, రూప్లనాయక్, రాగిణి, కృష్ణ, రాములు, బాలాంజనేయులు, గణేష్, రామచంద్రం పాల్గొన్నారు.



## కామ్రేడ్ డి.చంద్రయ్యకు టీడీపీ ఘన నివాళి..

**వనపర్తి టౌన్, జనవరి 03 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై నిరం తరం పోరాటాలు చేస్తూ అంకిత భావంతో ప్రజలకు సేవ చేసిన సీపీఐ నాయకులు డి.చంద్రయ్యకు తెలుగు దేశం పార్టీ నివాళి అర్పిం చింది. ప్రజలు ఒక ఉన్నతమైన నాయకులు కోల్పోయారని అన్నారు. ఈ సందర్భంగా రావుల చంద్రశేఖర్ రెడ్డి ఫోన్ ద్వారా కుటుంబ స భ్యులను పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో బి.రాములు, దస్తగిరి, నందిమల్ల అశోక్, జోగు శాంతన్న, రవి యాదవ్, ఎండి గౌస్‌లు ఉన్నారు. వనపర్తి కమ్యూనిస్టు దిగ్గజం సీపీఐ నాయకులు కా ర్మిక నేత చంద్రయ్య మరణం తీవ్ర ద్విగ్భ్రాంతి గురి చేసిందని పార్టీ లు వేరైనా సిద్ధాంతాలు వేరైనా పేదల కొరకు బలహీన వర్గాల కో సం కార్మికుల కోసం అనేకసార్లు కలిసి ఉద్యమం చేశామని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుతూ రాష్ట్ర బీజేపీ కార్య వర్గ సభ్యులు బి.కృష్ణ, డి.నారాయణ, సూగూరు రాము, వెంకటేష్ నాయుడు, నందిమల్ల రవి, సుబ్రమణ్యం నివాళి అర్పించారు.



# మహిళా జీవితంలో వెలుగు నింపిన సావిత్రిభాయిపూలే..

**కల్వకుర్తి, జనవరి03, ప్రభాతవార్త:** మహిళా జీవితంలో సావిత్రిభాయి పూలే వెలుగు నింపారని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. సావిత్రిభాయిపూలే జయంతిని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలో మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం ముందు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ సబ్‌ప్లాన్ రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిభాయిపూలే జయంతి వేడుకలకు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మహిళా సాధికారిత కోసం, వారి హక్కుల కోసం కృషి చేసిన సావిత్రిభాయి జీవితం ఆదర్శప్రాయమన్నారు. సావిత్రిభాయిపూలే దేశంలో సామాజిక చైతన్యం, మహిళా చైతన్యాన్ని కలిగించిందని ఆయన అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు బహుజన కులాలకు నేనున్నాంటూ ముందుకొచ్చి ఎంతో మంది అమాయకులు అగ్రకులాల చేతిలో అవమానాలను భరిస్తూ బలహీన కులాల పాఠశాలల్లో నిర్వహించి బలహీన కులాలకు చెందిన ప్రజలకు సావిత్రిభాయి పూలే విద్యాబుద్ధులు నేర్పించిందన్నారు. తాను విద్య నేర్చుకొని తన విజ్ఞానాన్ని పలువురికి పంచిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఏజాస్, గోరటి శ్రీను, నాయకులు విజయ్ గౌడ్, గోపాల్, రవిగౌడ్, అర్జున్‌రెడ్డి, కృష్ణగౌడ్, శ్రీనివాస్, గంగాధరచారి, గణేష్, సోమాజీ, వెంకటేష్, సురేష్, సైదులుయాదవ్, శేఖర్ తదితరులు ఉన్నారు.



కల్వకుర్తిలో సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ, పలువురు నాయకులు

**అట్టడుగు వర్గాలకు సేవ చేసిన మహామనిషి సావిత్రిభాయి పూలే**

దేశంలో అట్టడుగు, సామాజిక వర్గాలకు అక్షరాభ్యాసం చేయించిన సావిత్రిభాయి పూలే మహా ఉపాధ్యాయురాలుగా చరిత్రలో నిలిచిపోయి ఈ నాటి దళిత, బడుగు, బలహీన వర్గాలకు మార్గదర్శి. ఎందరో మహిళలకు స్ఫూర్తి దాయకమని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటి కార్యాలయంలో పట్టణ మహిళా సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన చదువుల తల్లి సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలకు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దళితులకు, అట్టడుగు వర్గాలకు జీవితం అంకితం చేసిన మహామనిషి సావిత్రిభాయి పూలే అని పేర్కొన్నారు. అనుకున్న లక్ష్యం కోసం 18వ శతాబ్ధంలో విద్యాభివృద్ధికి నిరంతరం శ్రమించారు. బాబా సాహేబ్ అంబేద్కర్‌కు పూలే దంపతులు స్ఫూర్తిగా నిలిచారు.

తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్ర పుటల్లోకెక్కిన ఘనత సావిత్రిభాయిపూలేనని, ఆమె చేసిన సేవలను వెలకట్టలేనివన్నారు. ఆమె జీవితం మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమన్నారు. అదే విధంగా కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో, తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, అధ్యాపకులు వేణు, సదానందంగౌడ్, రాము, రమాకాంత్, నయీం, పరుశరాం, శ్రీనివాస్, సంతోష్, లక్ష్మయ్య, కుర్షీద్ బేగం, గిరిబాబు, తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ మిర్యాల పావని, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు గణేష్, కౌన్సిలర్ బోజిరెడ్డి, నాయకులు షకీల్, గణేష్, జ్యోతి, నర్మద, పాండు రంగారెడ్డి, పద్మ, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

## క్రీడలు మానసిక ఆనంతం, శారీరక దృఢత్వం కలిగిస్తాయి..

### మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్



లంబాడీ నృత్యాలతో అలరిస్తున్న దృశ్యం

**వనపర్తి ప్రతినిధి, జనవరి 03 ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఆనందం, శారీరక దృఢత్వం కలిగిస్తాయని ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ ప్రతి మండలంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ సూచించారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ ఆడిటోరియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లా అభివృద్ధికి కృషి చేస్తుందని క్రీడలను, విద్యను ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. యువతకు క్రీడల పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని ప్రస్తుతం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుతో వారు శిక్షణ పొంది ఉన్నత లక్ష్యాలను అవరోధించవచ్చునని అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రెహమాన్ మాట్లాడుతూ యువతకు క్రీడల పట్ల ఆసక్తి పెంటుకున్నట్లైతే శారీరక, మానసిక ధృఢత్వం కలుగుతుందని అన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యకర జీవన శైలీ అలవడుతుందని, క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రతిష్టలు సాధించాలని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, యువజన క్రీడల శాఖ సిబ్బంది, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ కమిటీని సన్మానించిన టీయూడబ్ల్యూజే యూనియన్...

**వనపర్తి ప్రతినిధి, జనవరి 03 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని టీయూడబ్ల్యూజే యూని యన్ వనపర్తి జిల్లా అధ్యక్షులు పోతుల రాము, కార్యనిర్వాహక కార్యదర్శి ఆనంద్, జిల్లా నాయకులు స్వామిలు నూతనంగా ఎన్నికైన చిన్నంబావి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెరుమాళ్ల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రాకేష్‌లతో పాటు నూతనంగా ఎన్నికైనా సభ్యులందరికి శాలువాతో సత్కరించారు. జిల్లా టీడబ్ల్యూజే అధ్యక్షులు పోతుల రాము మాట్లాడుత మాట్లాడుతూ జర్నలిస్టులుగా పని చేస్తున్న అందరికి త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కు కృషి చేస్తామని నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి ప్రభుత్వపరంగా నిధులు మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల మంజూరు, బస్సు పాసు, ట్రైన్ పాస్‌లతో పాటు వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం అందించడానికి ఎల్లవేళలా కృసి చేస్తామని అన్నారు. ప్రభుత్వం ప్రెస్ అకాడమీ కి కేటాయించిన నిధులతో జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడతామని ఆయన అన్నారు. అనంతరం టీడబ్ల్యూజే యూనియన్ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. చిన్నంబావి మండల వర్కింగ్ జర్నలిస్టులుగా పని చేస్తున్న 22మంది జర్నలిస్టులు సభ్యత్వ నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ సోమేశ్వరమ్మ, జడ్పీటీసీ వెంకటరమణమ్మ, వైస్ ఎంపీపీ పుష్పలత, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెరుమాళ్ల శ్రీనివాస్, టీడబ్ల్యూజే నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్ క్లబ్ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

## చదువుల తల్లీ సావిత్రిబాయి విగ్రహావిష్కరణ..

**వీపనగండ్ల, జనవరి 03 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ప్రైమరీ స్కూల్ ఆవరణలో సావిత్రిబాయి విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా ఎంపీపీ కమలేశ్వర్ రావు, సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి, రైతు సమన్వయ సమితి ఎత్తం కృష్ణయ్య, జడ్పీటీసీ మాధూరి కిరణ్ గౌడ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులతో కలిసి విగ్రహ ఆవిష్కరణ చేశారు. సావిత్రిబాయి జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాధి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అణగారిన వర్గాల బడుగు బలహీన వర్గాల తన బాల్యంలోనే విద్యను అందించిన గొప్ప చదువుల తల్లి సావిత్రి బాయిపూలే అని అన్నారు. జ్యోతిరావు పూలే సావిత్రి బాయి విద్యలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన మొట్టమొదటి మహిళా సావిత్రి బాయి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ, ఉపాధ్యాయులు మండల కోఆప్షన్ సభ్యురాలు మౌలానా, బి.రజాక్, అంగన్వాడీ టీచర్లు, ఆయలు, విద్య కమిటీ చైర్మెన్ రాము, చందర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుట్ట గంగిరెడ్డి, ఎత్తం బాలస్వామి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం

## కంచారవుపల్లి హైస్కూల్ చైల్డ్ లైన్ బాలికలకు అవగాహన..



**పెబ్బేరు, జనవరి 03 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం చైల్డ్ లైన్ 1098 ప్రాముఖ్యత గురించి ఏ విధంగా సహాయపడుతుంది అనే విషయాల గురించి ఎస్సై రామస్వామి, వనపర్తి షీ టీం ఎస్ఐ స్వాతి అవగాహ కల్పించారు. సిబ్బంది ద్వారా సైబర్ క్రైమ్ గురించి ఫేస్‌బుక్, ట్విట్టర్ అకౌంట్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ముఖ్యమైన సమాచారం సమాజంలో జరుగుతున్న అంశాలపై దుర్ఘటనలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాధ యాదగిరి, ఉపసర్పంచ్ భాస్కర్, అశోక్, శివశంకర్, ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి, ఉపాధ్యాయులు, గ్రామ వార్డు మెంబర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..

**పెబ్బేరు, జనవరి 03 ప్రభాతవార్త:** భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి మాతా సావిత్రి బాయి పూలే 192వ జయంతి వేడుకలు బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణం సుభాష్ చౌక్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ సత్యం సాగర్, జిల్లా ఇంచార్జ్ గణపురం కృష్ణయ్య పాల్గొని సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి సావిత్రిబాయి ఆశయాలను సాధించడానికి గ్రామ స్థాయిలో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గుడిసె రాంబాబు, మహిళా కన్వీనర్ బండారి సుజాత, నాయకులు తెలుగు గట్టమ్మ, అశోక్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్నదాతకు సర్కార్ అండ: ఎమ్మెల్యే ఆల



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి 03 ప్రభాతవార్త :** అన్నదాతలకు సర్కార్ అన్ని విధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన ఇద్దరు బాధితులకు రైతుభీమా ద్వారా వచ్చిన ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు మొత్తం పది లక్షల రూపాయల విలువ గల రైతుభీమా చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి కదిరె శేఖర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామాల్లోని బూత్ కమిటీల వల్లనే పార్టీ అభివృద్ధి చెందుతుంది..



**వనపర్తి టౌన్, జనవరి 03 ప్రభాతవార్త:** వనపర్తి మండలం దత్తాయిపల్లి గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి రైతులకు, యువకులకు రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ వివరించారు. మచ్చలేని నాయకుడు నరేంద్రమోదీ పరిపాలనకు మద్దతు తెలపాలని ఆయన కోరారు. అందుకు గ్రామాలలో బూత్ కమిటీలు చాలా ముఖ్యమైనవని ఈ బూత్ కమిటీల వల్లనే పార్టీ అభివృద్ధి సంక్షేమం జరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు రాయన్న గారి వెంకటేశ్వర రెడ్డి, కందిరీగ గ్రామ సర్పంచ్, వనపర్తి మండల బీజేపీ అధ్యక్షులు దేవేందర్ నాయుడు, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి శ్రీను, గ్రామ బీజేపీ నాయకులు రామకృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నార.

## డ్రైనేజీ పనులు ప్రారంభం..



**శ్రీరంగాపురం, జనవరి 03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో 3,4,9,10వ వార్డులలో మంగళవారం నూతన డ్రైనేజీలకు గ్రామ పంచాయితీ నిధుల నుండి పనులు ప్రారంభించడం జరిగింది. గ్రామ సర్పంచ్ సత్యం యాదవ్ మాట్లాడుతూ వార్డులలో మురుగునీరు బయటకు వస్తుందని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వార్డులలో డ్రైనేజీ వ్యవస్థ ఉంటే గ్రామంలో ఎక్కడా కూడా మురుకునీరు ఆగకుండా ఉంటే ప్రజలు విషజ్వరాల బారిన దకుండా ఉంటారని త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీపీసీ పార్వతమ్మ, ఉపసర్పంచ్ కురుమన్న, జానకిరాములు, ఆడెం రాములు, పులసు మన్నెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆయకట్టుకు కొనసాగుతున్న కోయిల్‌సాగర్ నీటిసరఫరా



**దేవరకద్ర, జనవరి03 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీనీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్ నుం డి మంగళవారం ఆయక ట్టుకు కుడి, ఎడమ కాలు వల ద్వార నీటిసరఫరా కొనసాగింది. దీంతో ప్రా జెక్టులో నీటిమట్టం 30 ఫీట్లకు తగ్గింది. గత నెల 25న ప్రాజెక్టు నుండి ఆ యకట్టుకు దేవరకద్ర, నారాయణపేట ఎమ్మెల్యేలు ఆల వెంకటే శ్వం రెడ్డి, రాజేందర్‌రెడ్డిలు నీటిసరఫరాను ప్రారంభించిన విషయం విధి తమే. ఈ నీటిసరఫరా దాదాపు 10 రోజుల పాటు ఏకధాటిగా కొనసాగుతుంది. అయితే ఆయకట్టుకు నీటిసరఫరా చేస్తుండటంతో ప్రాజెక్టు పరిదిలోని దేవరకద్ర, మరికల్, ధన్వాడ మండలాలకు చెంది న ఆయకట్టు రైతులు వ్యవసాయపనులు ప్రారంభించారు.